మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

బుధవారం 6 మార్చి 2024 పేజీలు 8

# మహబూబ్‌నగర్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్ :** త్వరలో జరగబోయే ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేసేందుకు సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని అధీస్ఠానం ఖరారు చేసింది. మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ లోక్ సభ అభ్యర్థుల జాబితా విడుదల చేయడంతో ఇక్కడి నుండి తిరిగి పోటీచేసేందుకు మన్నె శ్రీనివాస్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ లభించింది. పార్లమెంట్ పరిధిలోని 7 సెగ్మెంట్‌లో బిఆర్ఎస్ మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధుల అభిప్రాయం సేకరించిన తరువాత మహబూబ్‌నగర్ నుండి మరోసారి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని బరిలోకి దించేందుకు బిఆర్ఎస్ అధిస్థానం నిర్ణయించింది. మన్నె అభ్యర్థిగా ఎన్నిక కావడం పట్ల బిఆర్ఎస్ నాయకుల్లో హర్షం వ్యక్తమవుతుంది.

## మాదకద్రవ్యాల నిర్మూలనకై..

# పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి

- యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- మందు కల్లు, బెల్టు షాపులను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలో యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా లైన్ డిపార్ట్మెంట్ లు సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం. నగేష్ తో కలిసి మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ జిల్లాస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిగా నియంత్రించే దిశగా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలన్నారు. యువత మాదక



ద్రవ్యాల బారిన పడకుండా కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించా రు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వలస కార్మికుల ప్రాంతాల్లో తనిఖీ చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. మందు కల్లు, బెల్టు షాపులను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకో వాలని సూచించారు. వ్యవసాయ విస్తిర్ణాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ పొలాల్లో ఎక్కడైనా గంజాయి సాగు చేస్తున్నట్లు ఉంటే పసిగట్టాలని సాగు చేసేవారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయిని మొక్కల సాగుపై నిఘా ఉంచేలా ఎ.ఈ.ఒలను ఆదేశించాలని జిల్లా వ్యవసాయాధికారికి సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత నషా ముక్త్ భారత్ లో భాగంగా డీ అడిక్షన్ కేంద్రాలను, కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగ నియంత్రణలో ఉందని, అయినప్పటికీ నీ ఎప్పటికప్పుడు కళాశాలల్లో అవగాహన కల్పిస్తూ మెడికల్ షాపు, బెల్ట్ షాపులపై నిఘా పెడుతూ యువతకు చెడు వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచీత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఆర్డీవో పద్మావతి, డ్రగ్ ఇన్స్పెక్టర్ రష్మి, జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సంకల్పం వికసితభారత్

- తెలంగాణ అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉంది
- బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్



**మహబూబ్నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** మంగళ వారం జిల్లా బిజెపి కార్యాలయంలో పాత్రికే యుల సమావేశం ఏర్పాటు చేశారు. శాంతి కుమార్ మాట్లాడుతూ ప్రధాని మోదీ 9 ఏళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రానికి వేల కోట్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. అణగారిన వర్గాలకు సామాజిక భద్రత కింద పీఎం జంధన్ యోజన ప్రవేశపెట్టారని తెలిపారు. పిఎం సురక్ష బీమా యోజన, పీఎం జీవన్ జ్యోతి బీమాయోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం సానిధి యోజన, ఆయుష్మాన్ భారత్ లో భాగంగా ప్రపంచంలోనే భారీ ఆరోగ్య హామీ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. పీఎం జన ఆరోగ్య యోజన, ప్రతి ఏటా కుటుంబానికి 5 లక్షల ఆరోగ్య భీమా, రాష్ట్రంలో 75.75 లక్షలకు పైగా ఆయుష్మాన్ కార్డులు జారీ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిందని తెలిపారు. 5213 ఆరోగ్యశ్రీ యొక్క కేంద్రాలు ప్రారంభించడం ద్వారా తెలంగాణ ప్రజలకు ఉచిత సార్వత్రిక ప్రాథమిక ఆరోగ్య సేవలు బిజెపి ప్రభుత్వం అందించిందలని గుర్తుచేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న జన ఔషధ దుకాణాలు 186. సాధికారతపై మహిళలకు భరోసా ప్రధానమంత్రి ఉజ్వల యోజన క్రింద 11.22 లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించామన్నారు. పీఎం ముద్రా యోజన ద్వారా 61.87 లక్షలకు పైగా ముద్రా రుణాలు 58% మహిళలకే ఇవ్వడం జరిగిందన్నారు. మహబూబ్నగర్ జిల్లాలో పర్యావరణ పర్యాటక సర్క్యూట్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 91.62 కోట్లు మంజూరుచేసిన విషయం గుర్తుచేశారు. కొందరు రాజకీయంగా వక్రీకరించి తమకు ఓట్లు వేయించుకునేందుకు అబద్ధాలు చెబుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ బై ఎలక్షన్ సందర్భంలో రెండు నెలల్లో తెలంగాణ వస్తుందన్నారు. ఎన్నికల్లో గెలిచారు. రెండు నెలలు గడిచింది.. మూడు నెలలు గడిచింది ఇదే మాదిరిగా పత్రిక సమావేశం

మిగతా 2లో

# నేడే కాంగ్రెస్ సమర శంఖం

- కొనసాగుతున్న చల్లా న్యాయయాత్ర
- హాజరు కానున్న సీఎం రేవంత్‌రెడ్డి
- జిల్లాకు హామీలపై కోడ్ అడ్డంకి

**మహబూబ్‌నగర్‌బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ నుండి లోక్ సభ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనుంది. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు స్ఫూర్తిగా తీసుకుని ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో న్యాయయాత్ర నిర్వహిస్తున్నారు. పలు నియోజకవర్గాల్లో ఈ యాత్ర పూర్తి చేసుకున్న ఆయన పాలమూరు సెగ్మెంట్‌లోకి నేడు ప్రవేశించనున్నారు. 16వ రోజైన యాత్ర సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి సమరశంఖం పూరించనుంది. బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఎంవిఎస్ డిగ్రీ కాలేజ్‌లోని మైదానంలో భారీ భహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారు. సీఎం హెూదాలో తన సొంత నియోజకవర్గం కోడంగల్ తరువాత రెండవ బహిరంగ సభ మహబూబ్‌నగర్‌లో నిర్వహిస్తుండంతో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో ఉన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున కార్యకర్తలు, జనాలు తరలించేందుకు పార్టీ శ్రేణులు శ్రమిస్తున్నారు. డిసిసి అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్, మహబూబ్‌నగర్ ఎమ్మెలే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, మున్సిపాల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ తదితర నాయకులు ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, షాద్‌నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ తదితరులు తమ నియోజకవర్గాల నుండి పెద్ద జనసమీకరణకు కసరత్తు చేస్తున్నారు. వీరితో పాటు పక్క నియోజకవర్గం పరిగి, వికారాబాద్ నుండి కూడా అక్కడి కాంగ్రెస్ నాయకులు మహబూబ్‌నగర్ సభపై ప్రత్యేక దృష్టిసారించారు. ఇది ఇలా ఉండగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఈ జిల్లాకు ముఖ్యమంత్రి వరాలు ప్రకటించే అవకాశం లేకపోవడంతో కార్యకర్తల్లో నిరాశ చోటుచేసుకుంది.

## అక్రమ వెంచర్లపై

# చర్యలు తీసుకోవాలి



## - కౌన్సిలర్లు డిమాండ్

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తిలో వెలసిన అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, బాలు నాయక్, రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని జిఎస్ఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని కుర్మి మిద్ద రోడ్, సాయి బాలాజీ ఫంక్షన్ వెనుక లో గల సర్వేనెంబర్ 746/ఈ/1 లో ఆరు ఎకరాల పొలంలో కల్వకుర్తి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ భర్త భావండ్ల మధు 2007లో రెండు ఎకరాలు వెంచర్ ఏర్పాటు చేసి విక్రయించారని, దానికి ఆనుకుని ఉన్న అదే సర్వే నెంబర్ లో గల నాలుగు ఎకరాల పొలంలో నకిలీ పత్రాలు సృష్టించి వెంచర్ ఏర్పాటు చేసి 2023లో విక్రయించారని ఆరోపించారు, ఈ విషయాన్ని గతంలో ఉన్న మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ దృష్టికి రావడంతో అక్రమ వెంచర్ అని తెలిసి నాలుగు ఎకరాల్లో ఉన్న పాతిన ప్లాట్ల రాళ్ళను తొలగించడం జరిగిందని కౌన్సిలర్లు పేర్కొన్నారు, అక్రమ వెంచర్ చేయడమే కాకుండా తొలగించిన రాళ్లను మళ్లీ పాతి అమాయక ప్రజలకు విక్రయించారని మండిపడ్డారు, 2023లో ఆరు ఎకరాలకు సంబంధించిన 30 వేల రూపాయలు రైతుబంధు డబ్బులు భావండ్ల మధు అకౌంట్లో జమ కావడం ఎంతవరకు సమంజసమని అధికారులను ప్రశ్నించారు, అదేవిధంగా పట్టణంలోని సర్వేనెంబర్ 54/యు లో 2009 సంవత్సరంలో అఖిల బేగం అనే మహిళ వెంచర్ ఏర్పాటు చేసి జిపికి 1400 గజాల స్థలం ఇవ్వడం జరిగింది, దాని పక్కనే కేశవ్ నగర్ అనే వెంచర్ భావండ్ల మధు ఏర్పాటు చేశారు, వెంచర్‌కు అనుకొని

మిగతా 2లో

## బిజెపి సంకల్పం వికసితభారత్

(మొదటిపేజీ తరువాయి)

పెట్టినప్పుడు మీలాంటి పత్రిక మిత్రులు రెండు నెలల్లో తెలంగాణ వస్తుందన్నారు ఏమైందని ప్రశ్నించారు. లక్ష్యం గొప్పది దాని సాధించే ప్రయత్నంలో ఆలస్యం కావచ్చు కానీ అంతిమంగా తెలంగాణ వచ్చిందన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడకుల బాలరాజ్, జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు క్రిస్టియన్ నాయక్ ,కృష్ణవర్ధన్ రెడ్డి ,పి సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు, బుచ్చిరెడ్డి ,అంజయ్య, చిన్న వీరయ్య, నారాయణ యాదవ్, కే. సతీష్ కుమార్, మఠం మైరునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న 1400 గజాల స్థలాన్ని సదరు వ్యక్తి ఆక్రమించి ప్లాట్లు చేసి విక్రయి%శీ%చినట్లు కౌన్సిలర్లు శ్రీనివాసులు, బాలు నాయక్, రవీందర్ పేర్కొన్నారు, అక్రమ వెంచర్ల ఏర్పాటు వెనుక మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కొందరి అధికారుల హస్తం ఉందని కౌన్సిలర్లు ఆరోపించారు, అక్రమ వెంచర్లకు వత్తాసు పలుకుతున్న అధికారుల పట్ల ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు, అక్రమ వెంచర్ కు వస్తున్న రైతుబంధును నిలిపివేసి రికవరీ చేయాలని, అక్రమ వెంచర్ ఏర్పాటు చేసిన వ్యక్తిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు, అక్రమ వెంచర్లను, 14వందల జిపి ల్యాండ్ ను స్వాధీనం చేసుకొని, కొనుగోలు చేసిన వారికి నష్టపరిహారం చెల్లించాలని కౌన్సిలర్లు శ్రీనివాసులు, బాలు నాయక్, రవీందర్ కోరారు, ఈ సమావేశంలో నాయకులు శాన్ వాజ్ ఖాన్, చిన్న రాంరెడ్డి, శ్రీధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించండి -సిఐటియు

**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లాలోని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. బుధవారం సొంత జిల్లా కు ముఖ్యమంత్రి మొదటిసారిగా రావడాన్ని సిఐటియు జిల్లా కమిటీ హర్షిస్తుందని పేర్కొన్నారు. ప్రధానంగా గ్రామపంచాయతీ కార్మికులకు 7 జీతాలు బకాయి ఉన్నాయని, ఇసుక కొరత మూలంగా నిర్మాణ రంగంలోని 54 రకాల కార్మికులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే ఆన్లైన్ టెండర్లను వేసి ఇసుక సరఫరాకు అనుమతించాలని ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలోని ఫీల్డ్ అసిస్టెంట్లకు, వివోఏలకు, 104 కార్మికులకు, ఆశాలకు జీతాలు తక్షణం విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న భవననిర్మాణ రంగంలోని వేలాది క్లైములను తక్షణమే పరిష్కరించి కార్మికుల ఖాతాలో డబ్బులు వేయాలని, గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలని, హమాలీలకు సమగ్ర చట్టం తేవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో తొలగించిన ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో లోని కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు వర్ధగాలన్న ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారి భాను ప్రకాష్‌కు ఘన సన్మానం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్సీ కార్పొరేషన్ లో పర్యవేక్షకునిగా పనిచేస్తూ బదిలీపై వెళుతున్న గట్టుమీద భాను ప్రసాద్‌ను మంగళవారం ఐడీవోసి కార్యాలయంలో పలువురు అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించి, ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఆయన సేవలను కొనియాడారు. ఎస్సీ కార్పోరేషన్ లో పర్యవేక్షకునిగా పనిచేస్తున్న గట్టుమీది భాను ప్రసాద్ తన మాతృ శాఖ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ కు బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో యాదయ్య , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి జన్ను వెంకటరమణ, ఎస్సీ వెల్ఫేర్ అధికారి నుషిత, హార్టికల్చర్ అధికారి సురేష్, బీసీ సంక్షేమ సంఘం అధికారి సుబ్బారెడ్డి, ఎస్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, జిల్లా హైడ్రోజియాలజిస్ట్ యుగంధర్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి, ఏపీడి నాగేంద్రం, విశ్వేశ్వర్ రెడ్డి కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

### - పార్లమెంట్ ఎన్నికల్లో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం
### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, పి.ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్‌మేజర్‌న్యూస్:** వచ్చే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనదని నాగర్‌కర్నూలు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన సెక్టోరల్ అధికారులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కలెక్టర్ పి ఉదయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు సెక్టోరల్ అధికారులు తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వర్తించి జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. సెక్టోరల్ అధికారులు భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి సౌకర్యాలపై కార్యాచరణ రూపొందించాలని, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని సెక్టోరియల్ అధికారులు సీరియస్‌గా తీసుకొని పనిచేయాలన్నారు. పోలింగ్ పూర్తయి ఈవీఎంలు స్ట్రాంగ్ రూమ్‌కు తీసుకొచ్చే వరకు పూర్తి బాధ్యత మీరే తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం సెక్టోరల్ అధికారులకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, పోలింగ్ కేంద్రాల మౌలిక సదుపాయాలపై నివేదికను కలెక్టర్ కార్యాలయాలనికి అందజేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల మార్గదర్శకాలు, నియమావళిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, సంబంధిత అధికారులకు కేటాయించిన విధులు, నియమ నిబంధనలను తు.చ. తప్పక పాటిస్తూ క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ, ఉన్నతాధికారులకు తగిన సమాచారం అందించాలని చెప్పారు. గత డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల్లో ఏవైనా సమస్యలు, లోటుపాట్లు గుర్తించినట్లయితే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం సెక్టోరల్ అధికారులు తమ సమస్యలను జిల్లా ఎన్నికల అధికారి దృష్టి కి తీసుకోని రాగ వాటిని సత్వరమే పరిష్కరిస్తామనీ తెలిపారు. సెక్టోరల్ ఆఫీసర్లు ఎన్నికల సదుపాయాలపై తగిన నివేదిక ఇవ్వాలనీ, ముఖ్యంగా తాగునీరు, ర్యాంపు, ఫర్నిచర్, విద్యుత్, టాయిలెట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే నివృత్తి చేసకోవాల్సిందిగా పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను తప్పకుండా పాటించాలని ఆదేశించారు. డిప్యూటీ సీఈఓ ట్రైనర్ గోపాల్ నాయక్ సెక్టోరల్ అధికారులకు ఎన్నికల్లో సెక్టర్ అధికారులు నిర్వహించాల్సిన అంశాలపై శిక్షణ అందించారు. ఈ శిక్షణా తరగతుల్లో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, ట్రైనర్ గోపాల్ నాయక్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మభ్యపెట్టినా లొంగలేదు... - మల్దకల్ బిఆర్ఎస్ ఎంపీటీసీలు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుదామని మభ్యపెట్టి బలవంతంగా కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నారని బిఆర్ఎస్ పార్టీ మల్దకల్ ఎంపీటీసీలు అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్దకల్ మండల పరిధిలోని ఎంపీటీసీలు పెద్దోడ్డి గ్రామ ఎంపిటీసీ రాజు, మల్దకల్ ఎంపిటీసీ జయమ్మ నర్సింహులు, నాగర్ దొడ్డి గ్రామ ఎంపిటీసీ సరోజమ్మ మహేష్ కు ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలను కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుదామని చెప్పి బలవంతంగా కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి చేర్చుకోవడం సరియైనది కాదన్నారు. కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీ బలగం అని అన్నారు. వారిని కాపాడుకోవడం మా బాధ్యత అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు మతిభ్రమించి ప్రజాక్షేత్రంలో గెలవలేక మా పార్టీ ప్రజా ప్రతినిధులను భయాందోళనకు గురి చేసి మాయ మాటలు చెప్పి మా పార్టీ ప్రజా ప్రతినిధులను బలవంతంగా కండువాలు కప్పి ఏదో పెద్ద విషయమైనట్లు గద్వాల్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చెందుతున్నట్లు, గద్వాల నాయకులు వారి పార్టీ అధిష్టానం ముందు మెప్పు పొందడం కోసం లేని అద్భుతాలను సృష్టిస్తూ ఎప్పుడు లేని విధంగా గద్వాలలో ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ రాజకీయం చేస్తూ ప్రజా క్షేత్రంలో ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులను బలవంతంగా కండువాలు కప్పుతూ సోషల్ మీడియాలలో గద్వాలలో కూడా కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయన్నారు. అధిష్టానానికి ఒక వార్త ఇచ్చే విధంగా ఇక్కడ టిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని లేనిపోని ఆరోపణలు చేస్తూ కొత్త నాటకానికి తెరదీశారన్నారు. అవన్నీ గద్వాల ప్రాంతంలో సాధ్యం కావు మా ఎమ్మెల్యే మా కోసం గద్వాల ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు తపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజారెడ్డి జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మల్దకల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, మధు నాయకి, రాముడు, సవారన్న, పరశురాముడు, రంజిత్, తిమ్మరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సహకార సంఘంలో కొత్తవారికి సభ్యత్వం ఇవ్వండి

### - ముదిరాజ్ యూత్ నాయకుడు కోనంగెరి జనార్ధన్



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** మత్స్య సహకార సంఘంలో కొత్త వారికి కూడ సంఘంలో సభ్యత్వం కోసం అవకాశం కల్పించాలని, జిల్లా ముదిరాజ్ యువనాయకులు కోనంగేరి జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. కుల పెద్దల సహకారం తోఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మిగతా ముదిరాజ్ సోదరులకు సభ్యత్వం కల్పించాలని అయన కోరారు.

## జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి : ఎబివిపి జిల్లా కన్వీనర్ సతీష్




**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్ న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి పాలమూరు జిల్లా కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లా కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 5300 కోట్ల స్కాలర్షిప్స్ పెండింగ్లో ఉంచి, 5వ గ్యారంటీ ప్రతి విద్యార్థికి ఐదు లక్షల బీమా కార్డు ఎందుకు అమలు చేస్తలేరుఅన్నీ, పరీక్ష సమయంలో బస్సుల పరిమితి సరిపోక విద్యార్థులు ఎగ్జామ్స్ సెంటర్ కు ఆలస్యంగా వెళ్తున్నారు వెంటనే బస్సుల పరిమితి పెంచాలని డిమాండ్ చేశారు. పాలమూరు జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. నేడు నిర్వహించే సభలో రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ, సిద్ధూ, శ్రీధర్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని వత్తుగుండ్ల పాఠశాలలో మంగళవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులుగా విద్యార్థినీ విద్యార్థులు పాఠాలు బోధించారు అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం గోపాల్ ,ఉపాధ్యాయులు సుదర్శన్ వెంకట్ నాయక్ విజయలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు

## వత్తుగుండ్లలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**దామరగిద్ద మేజర్ న్యూస్:** జాతీయ ఉపాధిహామీ పథకం లో భాగంగా మంగళవారం వత్తుగుండ్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ పెంటప్ప ఉప సర్పంచ్ నర్సింహులు మండల బిసి సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త మలే ఆంజనేయులు సాయి ,ఆనందు భగవంతు బి.రమేష్ ధర్మేంద్ర మంగమ్మ ప్రారంభించారు అదేవిధంగా వత్తుగుండ్ల తాండలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు డీలర్ లక్ష్మణ్ నాయక్ మోహన్ నాయక్‌లు సీసీ రోడ్ పనులు ప్రారంభించారు

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



**మక్తల్,మేజర్ న్యూస్:** చిట్యాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు జరిగింది. ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం చిట్యాల గ్రామ అధ్యక్షులుగా ఆటోఅంజి,ఉపాధ్యక్షులుగా ములింటి మోహన్, కార్యదర్శిగా ఇంటెన్కి చిన్న అంజి, ప్రధానకార్యదర్శిగా ఇంటెన్కి ఎర్ర నరసింహ, కోశాధికారిగా తిక్క నరేష్, సహాయకార్యదర్శులుగా ములింటి నరేష్, బొంగురాల చిన్న అంజప్ప, లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలియజేశారు.

# విద్యార్థులు పరీక్షలను పండుగ వలె భావించండి

### - జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్




**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** మంగళవారం ఆర్వీఎం సమావే శం మందిరంలో నిర్వహించిన ఎస్పీపీసీఆర్ సమావేశంలో పాల్గొన్న తల్లి తండ్రు లు, ప్రధానోపాధ్యాయుల ను ఉద్దేశించి ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి విద్యార్థులు పరీక్షలు అంటే భయపడకుండా స్వేచ్ఛాయుత వాతావరణం లో పరీక్షలు రాసేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. పరీక్షలను పర్వదినంలా రాయాలని తెలిపారు. ఆర్వీఎం సమావేశం మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఎస్పిపిసిఆర్ నుండి శ్రీధర్ ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు లక్ష్యాలను నిర్దేశించినప్పుడు తల్లిదండ్రుల లక్ష్యాలకు ప్రాధాన్యత కాకుండా విద్యార్థులకు ఇష్టమైనటువంటి లక్ష్యాలను నిర్దేశించి వాటిని సాధించడం కొరకు విద్యార్థులు స్వేచ్ఛాయుత వాతావరణం లో ప్రయత్నిస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. తల్లి తండ్రులు విద్యార్థుల కోసం ప్రతి రోజూ కనీసం ఒక గంట సమయం ను కేటాయించాలని, వారిలో వయసు తో పాటు వచ్చే శారీరక మానసిక మార్పులను అర్థం చేసుకోవాలని, వారు కొంత సమయం ఆడుకోవడానికి మరియు సరైన గంటలు నిద్ర పోవటానికి కూడా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సియంఒ బాలు యాదవ్ బైకాని, ఏయంఒ దుంకుడు శ్రీనివాస్, ఏయస్సీ శ్రీకాంత్ మండల విద్యాశాఖ అధికారులు మంజులదేవి మరియు జయశ్రీ పాల్గొన్నారు.

# ధన్వాడ మండల కేంద్రంలో ప్రజా దీవెన బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ



**ధన్వాడ మేజర్ న్యూస్:** పాలమూరు జిల్లా కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే పాలమూరు ప్రజా దీవెన బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి నరహరి ముదిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధన్వాడ మండల కేంద్రంలో సభకు సంబంధించి వాల్ పోస్టర్ ను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెల్ల .వంశీచంద్ రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయ యాత్ర ముగింపు సందర్భంగా మరియు త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల ప్రచారం శంఖారావం పురిస్కూ,ప్రజా దీవెన సభ నిర్వహించడం జరుగుతుందన్నరు.నారాయణపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం పర్ణిక రెడ్డి, మరియు మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి వార్డ్,మరియు గ్రామం నుండి అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావాలి నరహరి ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు జట్రం లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంజన్ రెడ్డి గాజుల శివకుమార్ సుధాకర్ రెడ్డి జట్ల ఆనంద్ గౌడ్ నీరటి రామచంద్రయ్య సంధ్య లక్ష్మయ్య కెంచె రఘువీర్ కెంచె నరేందర్ ఒగ్గు వెంకట రాములు రెహమాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

### - బోర్లు, పంపు సెట్లు మార్చి 15 లోగా మరమ్మతులు చేయించుకోవాలి - అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తాగునీటి సరఫరాపై ఎంపీడీవోలు, ఎంపిఒలు, మిషన్ భగీరథ ఎ.ఈల తో వెబ్‌ఎక్స్ మీటింగ్ ఏర్పాటు చేసి సూచనలు ఇచ్చారు. తాగు నీరు, నర్సరీ, గ్రీనరీల పై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఏ ఒక్క ఇంటికి తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీలతో మాట్లాడి స్థానికంగా ఉన్న బోర్లు, పంపు సెట్లు అన్ని మార్చి 15 లోగా మరమ్మతులు చేయించుకోవాలని ఆదేశించారు. నెలలో మూడుసార్లు ఓవర్ హెడ్ ట్యాంకులు శుభ్రం చేయించాలని, నీళ్ళు నింపిన ప్రతిసారీ క్లోరినేషన్ విధిగా చేసుకోవాల్సిందిగా సూచించారు. పైప్ లైన్ లీకేజీలు ఎక్కడ లేకుండా మరమ్మతులు చేయించుకోవాలని సూచించారు. మార్చి 7 నుండి రోజువారీ నివేదిక పంపాల్సిందిగా ఆదేశించారు. ఈవెబ్‌కాన్ఫరెన్స్‌లో జడ్పిసి. ఈ.ఒ యాదయ్య, పి.డి.డి.ఆర్డీవో ఉమాదేవి, డి.పి.ఒ రమణ మూర్తి, డి.యల్.పి.ఒ రఘునాథ్ రెడ్డి, ఎంపీడీఓలు, ఎంపిఒలు, ఏ.ఈలు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత మేఘ శిభిరం



**నారాయణపెట్ టౌన్ మేజర్‌న్యూస్:** లయన్స్‌క్లబ్, శ్రీ సాయిహాస్పిటల్ డాక్టర్ గందే కార్తీక్ ఆధ్వర్యంలో మంగళవారం పాత బస్టాండ్ దగ్గర గల శ్రీసాయి హాస్పిటల్‌లో గుండె నరాలు అధిక రక్త పోటు మధుమేహ వ్యాధులపై ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు ఉచిత మెగా శిభిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ ప్రారంబించారు. జనరల్ ఫిజిషియన్ డాక్టర్ గందె కార్తీక్ తోపాటు నరాలసంబందించిన ప్రఖ్యత వైద్య నిపుణులు %ణతీ% శ్రీకాంత్ కోగూర్ గుండె వైద్య నిపుణులు %ణతీ% వినయ్ 300 మందికి ఉచితంగా ఈసిజీ షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసి తగు చూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు యం వెంకటయ్య, జనార్దన్, సాయినాథ్, ఆత్మరాం, ఏడికే భీమ్ చందర్ గౌడ్ కన్న జగదీష్ ఉమాకాంత్ గందే, ఎల్లేరి సత్యనారాయణ, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి డివిజన్ పరిధిలోని వెల్దండ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుమార్ అనే వ్యక్తి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మంగళవారం గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న తాండ్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్‌రెడ్డి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, అనంతరం కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని తన అనుచరుల ద్వారా అందజేశారు, కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని ఆశాదీప్ రెడ్డి భరోసానిచ్చారు, నియోజవర్గంలోనిపేద ప్రజలకు ఏఆపద వచ్చినా నేనున్నానంటూ ఆశాదీప్ రెడ్డి అండగా నిలుస్తున్నారని ఆయన అనుచరులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సుభాష్, ఆంజనేయులు, కృష్ణ, బండి ఆంజనేయులు, కొమ్ము సైదులు గ్రామస్తులు, తదితరులు ఉన్నారు

## పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చు కోవాలి



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** ముస్తాపేటలో%ఙ్ఖీ×% గ్రామ కమిటీ అధ్వర్యంలో గత నెలలో అయిదవ తరగతిలో ప్రవేశానికి గురుకుల పరీక్షలకు సన్నద్ధం అవుతున్న ప్రాథమిక పాఠశాల ముస్తాపేట్ విద్యార్థులకు భారత ప్రజాతంత్ర యువజన సంఘం (%ఙ్ఖీ×%) గ్రామ కమిటీ అధ్వర్యంలో మాడల్ పరీక్ష నిర్వహించరు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ క్రమ శక్షణతో మెలిగి చదువులో ప్రతిభ కనబర్చాలని మన పాఠశాల లో చదివిన విద్యార్థులు భవిషత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మోడల్ పేపర్‌లో ప్రతిభ కనబరిచిన బిందు, భానుప్రకాష్ లను అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంజిలయ్య గౌడ్, మాజీ సర్పంచ్‌లు లాలప్ప, రంగయ్య గౌడ్, %ఙ్ఖీ×% నాయకులు గోవిందు ప్రధానోపాధ్యాయులు నర్సిములు, ఉపాధ్యాయులు చారి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పంజుగులలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు ఎంతో ఉత్సాహాన్ని కనబరిస్తూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎంఈఓ బాసు నాయక్ హాజరయ్యారు, ఉపాధ్యాయులుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్, భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, ప్రగతి ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ఆరిఫ్, ఉపాధ్యాయులు కృష్ణయ్య, ఉమాదేవి ,పుష్పలత, పాండయ్య, భాగ్యమ్మ, తిరుపతమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# అమ్మవారి ఆలయంలో దర్శనాలు నిలిపివేత

### - ఆలయ ఈవో పురేందర్ కుమార్





**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** మహా కుంభాభిషేకం లో భాగంగా నేడు ఉదయం పదకొండు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జోగులాంబ అమ్మవారి ఆలయంలో అష్ట బంధన ద్రవ్యం సమర్పణ నిర్వహించబడుతుందని అందువలన అమ్మవారి ఆలయం దర్శనమును భక్తులకు నిలిపివేయడం చేయడం జరుగుతుందని, ఆలయ ఈవో పురేందర్ కుమార్ చైర్మన్ చిన్న కృష్ణయ్యలు తెలిపారు. జోగులాంబ అమ్మవారి విగ్రహానికి పీఠానికి మధ్య ఉన్న ఖాళీలను అష్ట బంధన ద్రవ్యంతో బిగించడం జరుగుతుందన్నారు. దీనివలన యంత్రమునకు మీరు చేరకుండా ఉంటుందని తెలిపారు. కావున ఉదయం 11 గంటల నుండి సాయంకాలం నాలుగు గంటల వరకు భక్తులకు దర్శనం నిలిపివేయడం జరుగుతుందని ఈ విషయాన్ని భక్తులు గమనించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు వెంకటనారాయణ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి ఆలయ ప్రధాన అర్చకుడు దిండిగల్ ఆనంద్ శర్మ విక్రాంత్ శర్మ తదితరులు ఉన్నారు.

**ఆలయాలను దర్శించుకున్న గద్వాల ఆర్డీఓ...** అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను మంగళవారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా ఆర్డీవో చంద్రకాంత్ ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ ఈవో పురేందర్ కుమార్, చైర్మన్ చిన్న కృష్ణయ్య అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయాల విశిష్టతల గురించి ఆలయ అర్చకులు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు వెంకటనారాయణ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి తదితరులు ఉన్నారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### - ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ కల్వ మనోహర్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పట్టణంలోని సుభాష్‌నగర్‌లో వెలసిన శ్రీ లక్ష్మీ, పద్మావతి, సహిత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం వేకువజామున సుప్రభాతంతో ఎంతో వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ కల్వ మనోహర్ ఆధ్వర్యంలో స్వామివారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు కల్మచర్ల రమేష్ ఉత్సవాలకు హాజరై వెంకటేశ్వర స్వామికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, కల్మీ చర్ల రమేష్, పోల రాజేందర్, పాపిషెట్టి శ్రీనివాస్, జగదీశ్వర్, గోవింద్ శ్రీనివాస్ తదితరుల ను కల్వ మనోహర్ శాలువతో సత్కరించారు, ఈ సందర్భంగా స్వామివారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని, స్వామివారి ఎదుర్కోల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర

### - కరపత్రం విడుదల చేసిన ఆలయ కమిటీ సభ్యులు నాయకులు
### - రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కోలాటం భజన పోటీలు



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఉప్పునుంతల్ల అంబేద్కర్ చౌరస్తాలో పదర శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని ఆలయ కమిటీ సభ్యులతో స్థానిక నాయకులు విడుదల చేశారు ఈ సందర్భంగా ఉప్పునుంతల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి మాట్లాడుతూ పదరా మండల పరిధిలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి రాయల గండి జాతర కు సంభందిచిన విడుదల చేయడం జరిగిందని ఈ నేల 11 నుండి 16 వరకు జాతరలో ధ్వజ స్తంభం ఎర్పాటు, రాష్ట్రస్థాయి వాలిబాల్ టోర్నమెంట్, కోలాటం, భజన పోటీలు,సత్యహరిచంద్ర, చింతామణి నాటకం వివిధ కార్యక్రమాలు నిర్వహణ ఉంటుందని చెన్నకసేవ స్వామి భక్తులు అధికా సంఖ్యలో పాల్గొని జాతరను విజయ వంతం చేయాలనీ వారు కోరారు ఈ కార్యక్రమంలో కుంద మల్లికార్జున్, నాసరయ్య, మాజీ సర్పంచ్ అడ్వకెట్ లక్ష్మినారాయణ, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్, కల్ముల బాలస్వామి యట స్వామీ, రామ్ చెందర్, తదితరులు పాల్గొన్నారు

# ఉప్పునుంతల్లో గాలికుంటు టీకాలు - పశువైద్య అధికారి డాక్టర్ నరేందర్



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నటువంటి గాలికుంటు టీకాలను అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేందర్ అన్నారు మండల కేంద్రమైన ఉప్పునుంతల్లో మంగళవారం పశువులకు గాలికుంటు టీకాలు వేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిరాట్వాన్ పల్లి గ్రామంలో236 పశువులకి టీకాలు వేయడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని వారు కోరారు 6న రాయిచెడు 7న కంసాన్పల్లి కంసాన్పల్లి తండా 11న గువ్వలోనిపల్లి 12 జప్తి సద గోడు 13న కొరటికల్లు 14న మరిపల్లి 15న లతీపూర్ 16న ముల్గర పెద్దాపూర్ 18న పెనిమిళ్ళ సిబి తండా 19న లక్ష్మాపూర్ 20న అయ్యవారిపల్లి 21న మామిళ్ళపల్లి సిబి తండా 22న విరాట్వాన్పల్లి 23న దాసర్లపల్లి 26న సూర్య తండా 27న దాసర్లపల్లి 28న తిప్పాపూర్ తిప్పాపూర్ తాండ 38న దేవదారి కుంటతండా ఉప్పరపల్లి గ్రామాల్లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు గ్రామాల్లో పశు వైద్య అధికారులు వచ్చినప్పుడు పాడ్ రైతుల సకాలంలో వచ్చి టీకాలు వేయించుకోవాలని వారి వారన్నారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది బాలకోటి కల్పన చెన్నయ్య ఎండి అబీబ్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఆయుష్ ఉద్యోగులను ఆదుకోవాలి

### - రాష్ట్ర అధ్యక్షులు జుట్టు ఉత్తరయ్య



**అచ్చంపేట ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఆయుష్ ఉద్యోగులను ఆదుకోవాలని ఆయుష్ రాష్ట్ర అధ్యక్షులు జుట్టు ఉత్తరయ్య అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 4న బిఆర్కేఆర్ భవన్ హైదరాబాద్ ఎనిమిదో అంతస్తులు రెండవ పిఆర్సి కమిటీ చైర్మన్ శివశంకర్‌ను కలవడం జరిగిందని వారు అన్నారు ఉద్యోగస్తులకు సంబంధించిన పేస్కేల్ వివిధ సమస్యలు వారి దృష్టికి వినతి పత్రం రూపంలో ఇవ్వడం జరిగిందని హాయ్ శివ ఉద్యోగుల సమస్యలపై వారు సానుకూలంగా స్పందించారని ఈ కార్యక్రమంలో వారితోపాటు అసోసియేషన్ అధ్యక్షులు నర్సారెడ్డి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్నగర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మంగి విజయ్



**పాలమూరు మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఎంపిటీసీల సంగం అధ్వర్యములో నాగర్‌కర్నూల్ జిల్లా అద్యక్షులు మంగి విజయ్ మహబూబ్నగర్ శాసన మండలి స్థానం నుండి మంగళవారం మహబూబ్నగర్ కలెక్టరేట్‌లో కలెక్టర్ రవి నాయక్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఎంపిటీసీల సంగం ఉమ్మడి మహబూబ్నగర్ తరపున మంగి విజయ్‌కు హృదయ పూర్వక శుభాకంక్షాలు తెలిపారు."మన ఓటు –మన వ్యక్తి "మన ఆత్మ గౌరవంతో ప్రతి ఒక్కరు కలసి రావాలని కోరారు. కార్యక్రమములో మహబూబ్నగర్ జిల్ల అద్యక్షులు అంకిళ్ల రఘునాథ్ ,బిజినేపల్లి ఎంపిపి శ్రీనివాస్ గౌడ్ ,తెల్కపల్లి వైస్ ఎంపిపి విజయలక్ష్మి ,ఊశన్న ,అంజనేయులు ,తిరుపతయ్య పాల్గొన్నారు .

## షౌచాలయాల నిర్వహణ కష్టతరం

### - పిఆర్‌టియు తెలంగాణ మండల అధ్యక్షుడు శాంసుందర్ రెడ్డి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** పాఠశాల విద్యార్థుల కోసం, ముఖ్యంగా బాలికల సౌకర్య నిమిత్తం లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సౌచాలయాలు వాటి నిర్వహణ ప్రధానోపాధ్యాయులకు తలకు మించిన భారంగా మారింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల లోని సౌచాలయాలను శుభ్రపరచి నిర్వహించటానికి కొన్నిచోట్ల నీటి సమస్య, అన్ని చోట్ల పర్సన్ ల కొరత వలన శౌచాలయాలు దుర్గంధ భరితమయ్యాయి. అట్టి వాటినే అందరు వాడితే పాఠశాల విద్యార్థులు ఇతర వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉన్నది. గ్రామపంచాయతీ సిబ్బందితో శౌచాలయాలను నిర్వహించాలని ప్రభుత్వం గతంలోనే ఇచ్చిన ఆదేశాలను అమలు పరచడంలో విఫలమవుతున్న కార్యదర్శులు. షౌచాలయాల దర్వాసనలు విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతున్నందున ప్రభుత్వమే ఈ సమస్యకు పర్సన్ లను నియమించి శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయండి

**గోపాలపేట మేజర్‌న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా కేంద్రం ఎంవీఎస్ డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగే ప్రజా దీవెన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఈ బహిరంగ సభకుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి జెడ్పిటిసిలు మాజీ జెడ్పిటిసిలు ఎంపీపీలు మాజీ ఎంపీపీలు పట్టణ కౌన్సిలర్లు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు సింగల్ విండో అధ్యక్షులు కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు మండల యూత్ అధ్యక్షులు గ్రామ కమిటీ సభ్యులు పార్టీ మహిళా సంఘాల సభ్యురాలు %శ్రీ% యువకులు పార్టీ శ్రేణుల కాంగ్రెస్ పార్టీ అభిమానులు ముఖ్య నాయకులు హాజరు కావాలని సాయంత్రం 4 గంటలకు నిర్వహించబడునని మండలంలోని ప్రతి గ్రామం నుంచి మధ్యాహ్నం రెండు గంటలకు బయలుదేరి బహిరంగ సభకు చేరుకోవాలని ఆయన కోరారు

# ప్రకృతి సోయగాల మధ్య బౌరాపురం క్షేత్రం

### - చెంచుల పూజలు అందుకుంటున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి

### - 7 నుంచి బౌరాపురంలో చెంచుల జాతర







**లింగాల, మేజర్ న్యూస్:** దట్టమైన అటవీ ప్రాంతంలో ప్రకృతి సోయగాల మధ్య వెలసిన క్షేత్రం బౌరాపురం. చెంచుల ఆరాధ్య దైవమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి లు కొలువైన ఈ ఆలయం ఎంతో పురాతనమైనది. ఎంతో ప్రశస్థి గల ఈ ఆలయానికి సంబంధించిన విషయాలు పలు గ్రంథాలలో ఉండడంతో దీనిని గుర్తించిన ప్రభుత్వం గత ఎనిమిదెళ్ళ నుంచి శివరాత్రి సందర్భంగా చెంచుల పండుగను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్నది. ఈ ఏడాది కూడా ప్రభుత్వం చెంచుపెంటలో ఈనెల 7, 8 తేదీలలో రెండు రోజులపాటు జాతర నిర్వహించేందుకు ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం అప్పాపూర్ చెంచుపెంట గ్రామపంచాయతీ పరిధిలోని నల్లమల అడవులలో బౌరాపురంలో శ్రీశైలం దేవాలయం కంటే 300 ఏళ్లకు ముందుగానే శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిల ఆలయాన్ని నిర్మించినట్లు పలు శాసనాల ద్వారా తెలుస్తుందని చరిత్రకారుల అభిప్రాయం. గతంలో శ్రీశైలం ఆలయానికి వెళ్లే భక్తులు అడవిలో బౌరాపురం మీదుగానే కాలినడకన వెళ్తూ ఈ బౌరాపురం ఆలయంలో దైవ దర్శనం చేసుకొనేవారు. ఎంతో విశిష్టత కలిగిన ఈ క్షేత్ర చరిత్ర మరుగున పడింది. భ్రమరాంబికను చెంచులు తమ తోబుట్టువుగా భావించి బౌరమ్మగా పిలుచుకుం టారని అందువల్ల బౌరాపురం (భ్రమరాంబ వెలిసిన) పేరు వచ్చింది. వేట కోసం వచ్చిన మల్లికార్జున స్వామి లోకకళ్యాణార్థం భూవిలో వెలసిన భ్రమరాంబను వివాహం చేసుకున్నందున ఆయనను చెంచులు మల్లన్న బావగా పిలుచుకుంటారు.



చెంచులే పూజారులుగా వస్తున్న సాంప్రదాయం బౌరాపురంలో నేటికీ కొనసాగుతున్నది. శ్రీశైలం క్షేత్రానికి వెళ్లే భక్తుల కోసమో, అడవిలో కాలినడకన వచ్చే బాటసారుల దప్పిక తీర్చుకునేందుకో, వన్య ప్రాణుల దాహార్తి తీర్చడానికో క్రీ.శ. 17వ శతాబ్దంలో బౌరాపురం ఆలయం సమీపంలో చెరువును నిర్మించినట్లు ఇక్కడి శాసనల ద్వారా తెలుస్తుంది. చెరువు గట్టున చెంచుల ఆరాధ్య దైవంగా కొలిచే భైరవుడు రాతి విగ్రహం వెలిసింది. శ్రీశైలం క్షేత్రానికి రోడ్డు మార్గం లేని రోజుల్లో మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు చెందిన శివ భక్తులు బౌరాపురం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామిలను అలాగే శ్రీశైలం మల్లన్న దర్శించుకోవడానికి కాలినడకన వచ్చేవారు. అడవిలో జీవించే చెంచులు వందల సంఖ్యలో వచ్చే భక్తులకు రక్షణ కల్పిస్తూ పూర్తి సహాయ సహకారాలు అందించేవారు. అడవిలో పాదచారులుగా వచ్చే భక్తులు అదేవిధంగా చెంచులు భారాపురంలోని భైరవుడిని పూజిస్తే ఎలాంటి భయం ఉండదని క్రూర మృగాలు సైతం ఎలాంటి దాడులు చేయమని ఆనాటి భక్తుల నమ్మకం. ఇప్పటికీ చెంచులు వేటకు వెళ్లిన అటవీ వనరులను సేకరించేందుకు వెళ్లే సమయంలో భైరవుడిని దర్శించుకుని వెళ్తుంటారు. హైదరాబాద్– శ్రీశైలం రహదారి నిర్మితం కావడంతో భక్తులు నేరుగా రోడ్డు మార్గం ద్వారా శ్రీశైలం వెళ్తుండడంతో బౌరాపురం క్షేత్రం ఆదరణ కోల్పోయింది. చరిత్ర మరుగున పడింది. ప్రస్తుతం బౌరావపురం ఆలయం శిథిలావస్థలో ఉంది. గుప్త నిధుల కోసం ఇతరత్రా కారణాలతో ఇక్కడి చారిత్రక సంపద కొల్లగొట్టుకొని పోయింది. ఎంతో వైభవంగా ఉండే ఈఆలయం పూజలకు నోచుకోలేని స్థితికి చేరుకుంది. చెంచుల సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం చెంచుకుల పెద్దల సమక్షంలో ప్రతి యేడు శివరాత్రి పర్వదినాన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిల కళ్యాణం వైభవంగా జరుపుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2016లో ఇక్కడ ప్రభుత్వ పరంగా చెంచుల జాతరను తొలిసారిగా నిర్వహించారు. ఇదే స్ఫూర్తి తో ఈ ఏడాది కూడా జాతర నిర్వహించేందుకు ప్రభుత్వపరంగా చెంచులు ఏర్పాటు చేస్తున్నారు

## రాజకీయ కక్షలో భాగగంగానే పంచాయతీ సెక్రటరీల ఆకస్మిక బదిలీలు

### - ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాజకీయ కక్షలో భాగగంగానే ప్రభుత్వం గ్రామ పంచాయతీ సెక్రటరీల బదిలీలు చేస్తుందని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సూచన మేరకు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సవేశంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ సెక్రటరీలను రాత్రికి రాత్రే ఎలా బదిలీ చేస్తారంటూ ప్రశ్నించారు. ప్రత్యేక అవసరాలున్న మహిళల, వికలాంగుల అభిప్రాయాలు తీసుకోకుండా దూరప్రాంతాలకు బదిలీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బదిలీల పద్ధతిని మార్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి, పంచాయతీరాజ్ శాఖ మంత్రికి ఎమ్మెల్యే వినతి పత్రం ఇచ్చారన్నారు. గ్రామ పంచాయతీ సెక్రటరీల సమస్యలపై అండగా ఉంటామన్నారు. పంచాయతీ సెక్రెటరీలు వారి పరిసర గ్రామాలలో విధులను నిర్వహించే విధంగా త్వరగా ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజారెడ్డి జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, పిఏసీఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, ఎంపీటీసీలు రాజు, జయమ్మ నర్సింహులు, మహేష్, మండలం పార్టీ అధ్యక్షులు వెంకటన్న,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, సవారన్న , రాముడు, మధు నాయకి ,రంజిత్, పరశురాముడు, తిమ్మరాజు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల బలోపే తానికి ప్రభుత్వం సహాయం చేయాలి - పిఆర్‌టియు

**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు ఏకరూప దుస్తులతో పాటు షూస్, బెల్ట్ మరియు బ్యాగులను కూడా ప్రభుత్వమే అందించాలని పిఆర్‌టియు తెలంగాణ సంఘ0 మంగళవారం ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. గురుకుల విద్యాలయాల్లో విద్యార్థులకు అందిస్తున్న విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు పూర్తిస్థాయిలో యూనిఫామ్ ఇస్తూ వాటితో పాటు నోట్ బుక్స్ కూడా అందించాలని కోరుచున్నాము ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలు మాత్రమే చదువుతున్నారు కనుక ప్రభుత్వం వారికి పాఠశాలల్లో అన్ని సదుపాయాలు కల్పించాలని విన్నవించారు. గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఉదయం అల్పాహారం అందిస్తామని వాగ్దానం చేసి వాటిని అట్టహాసంగా ప్రారంభించింది కానీ పూర్తిస్థాయిలో అమలు చేయలేక పోయింది కావున ప్రస్తుత ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేయాలని కోరుచున్నాము గురుకులాలలో సంవత్సరానికి ప్రతి విద్యార్థికి 1,25,000 చొప్పున కేటాయిస్తున్నట్లు గత ప్రభుత్వ లెక్కలు వివరించారు మరి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కూడా గురుకుల పాఠశాలల మాదిరిగా సదుపాయాలు కల్పించాలని, పాఠశాలలో నిర్వహణ కొరకు గానీ పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యము కల్పించాలని లేదా వాటికి సరిపడే నిధులను కేటాయించాలని, పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడానికి పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని పిఆర్‌టియు తెలంగాణ సంఘ పక్షాన ప్రభుత్వాన్ని విన్నవించుకుంటున్నాము. మరికంటి బాలరాజ్ అధ్యక్షులు విజయ భూషణ్ ప్రధాకార్యదర్శి మరియు నాయకులు జి సురేష్ కుమార్ ,ఏ కుర్మయ్య, పి విశాల్ కుమార్ పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తాడూరు మంగళవారం గ్రామంలో నూతన సిసిరోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తిరుపతయ్య మాట్లాడుతూ పల్లెలు అభివృద్ధి చెందాలంటే ఇందిరమ్మ రాజ్యం తోటే సాధ్యమని ప్రతి పేదవానికి ఇల్లు ఇచ్చి పేదల పక్షాన నిలబడ్డ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు అన్నారు మల్లి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే కొత్త సిసి రోడ్డు నిర్మాణానికి భూమిక చేయడం జరిగిందని వారు తెలిపారు కార్యక్రమంలో వారితో పాటు పంచాయతీ సెక్రటరీ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నర్సరీలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

### - మండల అభివృద్ధి అధికారి లక్ష్మణరావు



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్ :** నర్సరీలను నిర్లక్ష్యం చేస్తే నిర్వాహకులపై చర్యలు తప్పవని మండల అభివృద్ధి అధికారి లక్ష్మణరావు అన్నారు మండల పరిధిలోని జప్తి సదవుడు గ్రామంలో మంగళవారం నర్సరీని వారు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు వస్తూ పెంచాలని పంచాయతీ సెక్రెటరీ ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు అదేవిధంగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడం వలన కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపీఓ నారాయణ పంచాయతీ సెక్రెటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తూ నిప్పు రవ్వతో గడ్డివాము దగ్ధం



**రేవల్లి మేజర్‌న్యూస్:** శానాయిపల్లి గ్రామంలో మంగళవారం 400 కట్టల మేరకు గడ్డి వాము దగ్ధమైంది. గ్రామానికి చెందిన కండె నాగయ్య అనే రైతు తన ఇంటి దగ్గర తన పశువుల కోసం వర్ష కాలంలో తన పొలంలో, ఇతరుల పొలంలో కలిపి సుమారు 400 కట్టల వరి గడ్డిని వామిగా పేర్చాడు. తెల్ల వారుజామున తమ పశువుల కొట్టంలో దోమల బారి నుండి పడకుండా ఉండడానికి వాటికి పొగ కోసం నిప్పంటించాడు, కొంత సమయం తర్వాత అతని భార్య పెట్టిన మంట పొగ ఆరిపోయిన బూడిద ను ఎత్తి పెంట కుప్పలో వేసింది, కానీ అది పూర్తిగా అరిపొకపోవడం తో ప్రమాదవశాత్తు గాలికి అందులో ఉన్న నిప్పు రవ్వలు అంటుకొని పక్కనే ఉన్న వరి గడ్డి వాము పై పడటంతో మంటలు చెలరేగాయి. బాధితులు నీళ్లతో ఆర్పే ప్రయత్నం చేశారు కానీ సాధ్యపడలేదు . వెంటనే స్థానికులు మండల పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో కానిస్టేబుల్ సత్యం నాగర్‌కర్నూల్ జిల్లా ఫైర్ స్టేషన్‌కు సమాచారం తెలియజేశారు, ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకున్నారు. రైతు కండె నాగయ్య సుమారు లక్ష రూపాయల దాకా పశుగ్రాసం నష్టం వాటిల్లిందని .ఇప్పుడు తమ పశువులకు మేత ఎక్కడనుండి తేవాలి అని బాధితుడు వాపోయా

# రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుదాం

### - ప్రజా సంఘాలు, సామాజిక వేత్తల పిలుపు

### - జిల్లా కేంద్రంలో సబ్బండ వర్గాల ఆత్మీయ సమ్మేళనం



**పాలమూరు మేజర్‌న్యూస్:** దేశంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం కులమతాలకతీతంగా ఐక్యంగా పోరాడుదామని పలు ప్రజా సంఘాల ప్రతినిధులు సామాజిక వేత్తలు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో మంగళవారం 'రాజ్యాంగాన్ని రక్షించుకుందాం- దేశాన్ని కాపాడుకుందాం' అనే అంశంపై సబ్బండవర్గాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సభలో సామాజిక వేత్తలు ప్రసంగిస్తూ దేశంలో ప్రజలమధ్య విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పదేళ్లలోనే రాజ్యాంగ పరిరక్షణ అనే అంశం ఎందుకు వచ్చిందో అర్థం చేసుకోవలసిన పరిస్థితి ఉందన్నారు. రాజ్యాంగం మనకందరికీ సమానత్వపు హకు కల్పించిందని, కాని నేడు దేశంలో అలాంటి పరస్థితులు కనిపించడం లేదన్నారు. దేశంలో 90 శాతం సంపద 10శాతం మంది వద్ద ఉందని, దీంతో ఈ దేశాన్ని ఆ పదిమంది పెట్టుబడిదారులు పాలిస్తున్నారని విమర్శించారు .సమావేశంలో సియాసిత్ ఎడిటర్ అమీర్‌అలీఖాన్, ప్రొఫెసర్ కాశీం, కాచం సత్యనారాయణ, దాసురాంనాయక్, మాస్టర్జీ, కన్నెగంటి రవి, కిరణ్ విస్రా, ఎస్ఎం.ఖలీల్, హనీఫ్ అహ్మద్, వన్నాడ అంజన్న, రవినాయక్, సుధాకర్, సుందర్ పాల్, షాఫైసల్, ఖవి, సిరాజుద్దీన్, రహెమాన్ సోఫీ, అబ్దుల్లా, అజీజ్, గోపాల్, మజీద్, భూషణ్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలను వెంటనే ఇచ్చి ఆదుకోవాలి



**వంగూరు మేజర్ న్యూస్.** మండలపరిధిలోని గ్రామపంచాయతీ సిబ్బందికి రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే ఇచ్చి ఆదుకోవాలని గ్రామ పంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు మోగులాల్ అధికారులను కోరారు. మండల పరిధిలోని 27 గ్రామ పంచాయతీలలో విధులు నిర్వర్తించే మల్టీపర్పస్ వర్కర్స్ వేతనాలు నెలల తరబడి నిలిచిపోవడంతో కుటుంబ పోషణ కోసం తంటాలుపడుతూ అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ఇచ్చే జీతం తక్కువ అది కూడా సమయానికి రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీల కార్మికులకు మూడు నెలల వేతనాలు చిన్న గ్రామపంచాయతీ కార్మికులకు దాదాపుగా ఆరు నుండి ఏడు నెలల జీతాలు రావడం లేదన్నారు. వేతనాల గురించి అధికారులను సంప్రదించగా స్పెషల్ ఆఫీసర్ల జాయింట్ చెక్ ఆమోదం లభించలేదని చెబుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు ఇవ్వడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం చొరవ తీసుకొని పెండింగ్ జీతాలతో పాటు ప్రతినెల 1వ తేదీన గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు అందించాలని కోరారు.

## తిక్కవీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆకట్టుకున్న ఒంటెద్దు బండి గిరక పోటీలు





**అయిజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలో నిర్వహిస్తున్న తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రోజున ఆలయ కమిటీ సభ్యులు శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి జాతర సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఒంటెద్దు గిరక బండి పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో ఒంటెద్దు గిరక బండి పోటీలను ప్రారంభించడం మా సంతోషంగా భావిస్తున్నాము అని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జాతర అద్భుతంగా అట్టహాసంగా జరిగిందని జాతర ఉత్సవం కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఒంటెద్దు బండికి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు , గ్రామ పెద్దలు ,భక్తులు, ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున ఉన్నారు.

## పాలమూరు ప్రజా దీవెన సభ విజయవంతం చెయ్యాలి

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీరటి రామచంద్రయ్య



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి ఆదేశాల మేరకు రేపు మహబూబ్ నగర్ యంవీఎస్ కాలేజ్ గ్రౌండ్లో సాయంత్రం జరగబోయే భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని ఈరోజు నవాబ్ పేట మండలంలో మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. పాలమూరు ప్రజా దీవెన సభకు నవపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఎన్ఎస్యూఐ యువజన కాంగ్రెస్ నాయకులు ఎస్టీ సెల్ బిసి సెల్ మైనార్టీ సెల్ ఎస్సీ సెల్ నాయకులు, మహిళ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నవాబ్ పేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోవళ్ళ రాజశేఖర్, ఓబిసిసెల్ మండల అధ్యక్షుడు బంక మల్లేష్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అజరుద్దీన్, నవపేట్ టౌన్ ప్రెసిడెంట్ తిరుపతయ్య,మండల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ శ్రీహరి, సత్యం, మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరు ఖాజా మైనదిన్,కొత్త కుంట తండా రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేష్, కిషన్ గూడా, గ్రామ అధ్యక్షుడు గోపాల్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సజనాపూర్ స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించడం అందరినీ ఆకట్టుకున్నది ఇందులో ఉత్తమ బోధన చేసిన ఉపాధ్యాయులకు మొదటి రెండవ బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా విష్ణువర్ధన్ ఉపాధ్యాయునులుగా పావని, నిహారిక, శివచంద్, జగదీష్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మోహన్ రెడ్డి ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, చంద్రకాంత్ యాదవ్, శశిధర్ రెడ్డి, విశ్వేశ్వరయ్య, వెంకటప్ప గ్రామ ఎంపీటీసీ హనుమంతు గ్రామ పెద్దలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## తాళం వేసిన ఇంట్లో దొంగతనం



**రేవల్లి మేజర్ న్యూస్ :** శానాయిపల్లి గ్రామనికి చెందిన నాగయ్య ( 70) సంవత్సరాల వ్యక్తి మరియు భార్య దేవమ్మ కలిసి నాగర్ కర్నూలు జిల్లాలో బొందలపల్లి గ్రామంలోని తన బంధువుల ఇంటికి ఆదివారం ఉదయం వెళ్లారు, సోమవారం ఉదయం తిరిగి గ్రామానికి వచ్చారు, ఈ క్రమంలో ఇంటికి వచ్చి చూడగా తలుపులు తెరిచి తాళం విరగగొట్టి కనిపించింది, అనుమానం వచ్చి ఇంటి లోపలికి వెళ్ళి చూస్తే అల్మరి తెరిచి ఉన్నది. అల్మరి లోపల వెతుకగా అందులో ఉండవలసిన నగదు 90000 రూపాయలు కనిపించలేదు. వెంటనే స్థానిక రేవల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా ఎస్ఐ మల్లయ్య కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు చెప్పారు.నాగయ్య మాట్లాడుతూ తమ కష్టార్జితం దొంగలించిన వారిని పట్టుకుని తమ సొమ్మును ఇప్పించి న్యాయం చేయాలని కోరారు

## తప్పిపోయిన వ్యక్తిపై ఫిర్యాదు



**తిమ్మాజీపేట, మేజర్‌న్యూస్:** తిమ్మాజిపేట మండల కేంద్రానికి చెందిన ఆరెకటిక శ్రీనివాస్ 54 అనే వ్యక్తి తప్పిపోయాడని మంగళవారం ఆయన కుమారుడు శ్రీకాంత్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గత నెల 28న ఇంటి నుండి వెళ్లిన మనిషి తిరిగి రాలేదని బంధువులకు తెలిసిన వారికి సమాచారం ఇచ్చిన రాలేదని బదులు చెప్పడం పలుచోట్ల వెతికిన ఫలితం కనిపించని కారణంగా పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని ఏఎస్ఐ ఉమెన్స్ ప్రిస్కిల్లా తెలిపారు.

## పడిపూజకు టీకు నాయక్ సహాయం



**రాజాపూర్, మేజర్ న్యూస్:** నర్సింగ్ తండా గ్రామ పంచాయతీ ఇబ్రహింపల్లీ గ్రామంలో జరిగిన జ్యోతిర్లింగాల మహా పడి పూజా మరియు ఇరుముడి కార్యక్రమానికి నర్సింగ్ తాండా గ్రామ పంచాయతీకి చెందిన టీకు నాయక్ మంగళవారం రూ.5,000 రూపాయలు ఇవ్వడం అందజేశారు. సహాయం అందజేసిన టీకు నాయక్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో టీకు నాయక్, రమేష్ నాయక్, రాజు నాయక్ నర్సింగ్ తండా గ్రామ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివ స్వాముల పడిపూజ

### - అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసిన యువనేత చించోడు అభిమన్యు రెడ్డి





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలోని దోండ్లపల్లి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన శివ స్వాముల పడిపూజ వైభవంగా కొనసాగింది. పలువురు శివ గురుస్వాములు, శివ స్వాములు ఆయా గ్రామాల భక్తులు ఈ పడి పూజలో పాల్గొని పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పడిపూజ మహోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాష్ట్ర సమితి యంగ్ డైనమిక్ లీడర్ చించోడు అభిమన్యు రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించారు. అన్నదానం ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన అభిమన్యు రెడ్డికి ఈ సందర్భంగా శివ స్వాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ అభిమన్యు యువసేన సభ్యులను ప్రత్యేకంగా సన్మానించారు. మహా పడిపూజ, జ్యోతిర్ముడి కార్యక్రమంలో పాల్గొన్న శివ స్వాములు అనంతరం శ్రీశైలం మల్లన్న దర్శనానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో దోండ్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్‌లు కృష్ణయ్య, శ్రీనివాసులు, మరియు శ్రీధర్, సత్యనారాయణ లింగం,చేనయ్య, నరేష్ రాములు, ఆంజనేయులు, మైబు రవీందర్, శశిధర్, వంశికృష్ణగౌడ్, సురేష్, శ్రీనివాసులు,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికికై భూమిపూజ



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లిలో ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుండి సీసీ రోడ్ల నిర్మాణానికై భూమి పూజ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొని మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారు 15,00,000/- రూపాయలు నాగసానిపల్లి గ్రామానికి మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉంది అని ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. గ్రామ అభివృద్ధికి ఇంతటి తోడ్పాటు అందిస్తున్న ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి అందరు కూడ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ ముత్త ఈశ్వరయ్య , గ్రామ అధ్యక్షులు శ్రీనివాసులు , మాజీ ఉపసర్పంచ్ ఒడ్డె మార్ల కురుమయ్య , ఎస్సీ సెల్ భీమయ్య , నాయకులు చిన్న గోవిందు, యువనాయకులు, బోయ కిరణ్ ,బోయ కురుమయ్య ,గొల్ల బజారు గారు,పరమేష్ మరియు కాంగ్రెస్ పార్టీ సభ్యులు గ్రామ యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక రైతు పొలంలో కొండచిలువ లభ్యం

### - చాకచక్యంగా బంధించిన హెూంగార్డు కృష్ణ సాగర్



**పెబ్బేరు, మేజర్ న్యూస్ :** పెబ్బేరు మండల పరిధిలోని తోమాలపల్లి గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన రైతు కృపాకర్ రెడ్డి పశువుల కొట్టంలో ఫ్రిడ్జ్ కింద మంగళవారం కొండచిలువ కనపడిందని పశువుల కాపరి కృపాకర్ రెడ్డి కి సమాచారం అందించారు ఆయన వెంటనే స్నేహితుల ద్వారా వనపర్తి పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా డ్యూటీ చేస్తున్న కృష్ణ సాగర్ కు సమాచారం ఇవ్వగా ఆయన వెంటనే అక్కడ చేరుకుని అతని దగ్గర ఉన్న పరికరాలతో బంధించాడు 11 అడుగులు పొడవు 12 కేజీల బరువు కొండచిలువ ఉందని తెలిపారు నల్లమల అడవుల్లో ఫారెస్ట్ అధికారులు సహాయంతో వదిలిపెడతామని అని తెలిపారు ఊపిరి పీల్చుకున్న పశువుల కాపరులు రైతులు పలువురు కృష్ణ సాగర్ ని అభినందించారు

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్‌ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నూతనంగా నవాబుపేట యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెం ఎన్నుకోబడినటు వంటి తమ్ముడు గురుకుంట రాజశేఖర్ మండల జనరల్ సెక్రెటరీ ప్రేమ్ కుమార్ నాయక్‌ని మంగళవారం రోజు స్టార్ ఫంక్షన్ హాల్‌లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు ఖాజామైనోద్దీన్ అజహర్ శ్రీహరి కోట్ల రాజేష్ సత్యం బంక మల్లేష్ యాదవ్ అజిలాపూర్ మాజీ సర్పంచ్ భాస్కర్ తిరుపతయ్య యాదవ్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాగనూరు మండల కేంద్రంలో ప్రజా దీవెన బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ



**మాగనూర్ మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే పాలమూరు ప్రజా దీవెన బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాగనూరు మండల కేంద్రంలో సభకు సంబంధించి వాల్ పోస్టర్ ను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెల్ల .వంశీచంద్ రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయ యాత్ర ముగింపు సందర్భంగా మరియు త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల ప్రచారం శంఖారావం పురిస్తూ,ప్రజా దీవెన సభ నిర్వహించడం జరుగుతుందన్నరు. కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కూర్ మాజీ ఉపసర్పంచ్ కృష్ణ, మొగులప్ప ,నరసింహ, భీమప్ప బోజప్ప ,రాము తదితరులు పాల్గొన్నా

## గల్లీలలో పనులు జరిగితేనే అభివృద్ధి

### - మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ గౌడ్




**పాలమూరు మేజర్‌న్యూస్:** ప్రధాన రహదారులు మెరిసేలా చేస్తే అభివృద్ధి కాదని,పట్టణ గల్లీలలో పనులు జరిగి,ప్రజలు సంతృప్తి పడితేనే అభివృద్ధి జరిగినట్లని మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ గౌడ్ అన్నారు.స్థానిక పారిశ్రామిక వాడలోని సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కౌన్సిలర్లకు స్వేచ్ఛ లేక సమస్యలను పరిష్కరించలేకపోయారని ఆయన వాపోయారు. గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు అభివృద్ధి పేరిట హంగులు రంగులు రుద్ది ప్రజలను మభ్యపెట్టారని ఆరోపించారు.పట్టణంలోని అన్ని వీధుల్లో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ప్రవేశపెట్టి రోడ్లను వేస్తామని ఆయన హామీ ఇచ్చారు.మున్సిపల్ వైస్ చైర్మెన్ షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ ఫోరం సేవా కార్యక్రమాలు అద్భుతంగా నిర్వహిస్తున్నారని,పట్టణ అభివృద్ధిలో ఫోరం కూడా భాగస్వామ్యం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫోరం అధ్యక్షుడు జగపతిరావు,ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం, అక్కినేని నారాయణరావు,వినోద్ కుమార్, సురేష్ బాబు, మల్లికార్జున్, నాగశ్రీ, సుగుణ, రాజసింహుడు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వాలి

### - డిడబ్ల్యూజెఎఫ్ నాయకులు డిమాండ్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూంలు కేటాయించాలని డిడబ్ల్యూజెఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. నేడు ముఖ్యమంత్రి జిల్లాకు రానున్న సందర్భంగా యూనియన్ నాయకులు మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ బండి విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి రఫీ, జిల్లా కార్యదర్శి గోపాల్, జాతీయ కమిటీ సభ్యులు మోయిజ్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి పులిజాల రవి జిల్లా కమిటీ సభ్యులు ఖాజా మైనొద్దిన్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్, రామంతపూర్ పబ్లిక్ స్కూల్‌ల్లో

# గిరిజన విద్యార్థుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### - జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి



**నాగర్‌కర్నూలు, మేజర్‌న్యూస్:** హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ మరియు రామంతపూర్ స్కూళ్లలో ఒకటవ తరగతి డే స్కాలర్ ప్రవేశం కోసం నగర్ కర్నూల్ జిల్లా వాస్తవ్యులై అర్హులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ గిరిజన కులాల వారి వార్షిక ఆదాయం ఒక లక్ష యాభై వేలకు మించకుండా ఉండాలని, పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం రెండు లక్షలకు మించకుండా ఉండాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రం విద్యార్థి పేరు మీదనే ఉండాలని విద్యార్థిని విద్యార్థులు జూన్ 1-2017 నుంచి మే 31-2018 మధ్య జన్మించిన వారే దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాకు కేటాయించిన 6 సీట్లకు గాను మూడు సీట్లు చెంచు విద్యార్థులకు, రెండు లంబాడీ విద్యార్థులకు, ఒకటి ఇతర గిరిజన కులాల విద్యార్థులకు కేటాయించడం జరిగిందన్నారు. నివాస కుల మరియు ఆదాయ ధ్రువపత్రాలను మీసేవ కేంద్రాల ద్వారా పొందన గిరిజన అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ మార్చి 11వ తేదీ సాయంత్రం 5:00 లోగా నాగర్ కర్నూల్ సమీకృత కలెక్టరేట్ భవనంలోని ఎఫ్ 27 గిరిజన సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలన్నారు. మన్ననూరు గిరిజన సహాయ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో లక్కీ డిప్ మార్చి 14న ఉదయం 11 గంటలకు లక్కీ డ్రిప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయబడును అని ఆయన తెలిపారు. అర్హులైన గిరిజన కులాల విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి నేడు ఒక ప్రకటనలో కోరారు.

# సామాజిక అణిచివేత మహిళల మనుగడకు గొడ్డలి పెట్టు

### - అసాంఘిక శక్తుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి

### - డాక్టర్ నరేంద్ర కుమార్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తరతరాల పితృస్వామ్య వ్యవస్థలో మహిళలపై అనేక ఆచారాలు కట్టుబాట్లు అణిచివేత లాంటి సామాజిక రుగ్మతలు మహిళల జీవనమనుగడకు గొడ్డలి పెట్టు లాంటిదని వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నరేంద్ర కుమార్ అన్నారు. మంగళవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ వారోత్సవాలు పురస్కరించుకొని వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శ్రామిక మహిళలు ఎదురవుతున్న సవాళ్లు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. అంతకుముందు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నరేందర్ కుమార్ ఛాంబర్ లో ఉత్తమ పారిశుద్ధ్య మహిళా కార్మికులకు శాలువాలతో పూల బొకేలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు గత మూడు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా శ్రీపాద రావు స్మృతి అవార్డును ఉత్తమ వైద్యుడిగా అందుకున్న వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి డాక్టర్ నరేంద్ర కుమార్ ని ఏఐటియుసి మెడికల్ యూనియన్ నేతలు ఆసుపత్రి కార్మికులు ఘనంగా సన్మానించి ఈ అవార్డు వనపర్తి జిల్లాకే తల మాణికమని అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ.... మహిళా మణులు అనునిత్యం అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు అందిస్తున్న రక్షణ చట్టాలను ఎప్పటికప్పుడు అధ్యాయనం చేస్తూ చైతన్యవంతంగా సామాజిక ఆర్థిక రంగాలతో పాటు మహిళా సాధికారత దిశగా రాణించాలని పిలుపునిచ్చారు. సదస్సులో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ.... పని ప్రదేశాలలో మహిళలకు పూర్తిస్థాయి రక్షణ కల్పించడంతో పాటు మహిళలపై జరుగుతున్న హింస లైంగిక దాడులు అఘాయిత్యాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. శాస్త్ర సాంకేతిక రంగం పరుగులు పెడుతున్న ఈ ఆధునిక కాలంలో కూడా పసి పిల్లలను మొదలుకొని పండు ముసలి మహిళా దాకా దారుణాలు పెరిగిపోతున్నాయని వాపోయారు. మహిళల జీవితాలను ఛిద్రం చేస్తున్న మద్యం పాలసీపై ప్రభుత్వం పునరాలోచన చేసి పూర్తిగా మద్యం నిర్మూలించాలని, అశ్లీల బూతు సినిమాలు సాహిత్యం నిషేదించాలని, మహిళా కార్మికులకు రుతుక్రమంలో ప్రత్యేక సెలవులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆస్పత్రి ఆర్ఎంఓలు డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ ప్రభాకర్, ఏఐటియూసి జిల్లా నాయకులు రమేష్, ఆసుపత్రి యూనియన్ బ్రాంచ్ నేతలు, మహిళా పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ కార్మికులు కళావతి, ఇందిరా, శకుంతలమ్మ, ప్రమిల, కవిత రాణి, శ్వేతా, భాగ్యమ్మ, పద్మ, శ్రీను, నరసింహ, మోహన్ బాబు, సాయిబాబా, ఆంజనేయులు, రాము, శ్రీకాంత్, రాజేష్, కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సులు రాక ప్రైవేట్ వాహనాల్లో పాఠశాలకు వెళుతున్న విద్యార్థులు



**అయిజ మేజర్ న్యూస్ :** ప్రభుత్వాలు మారుతున్న మా బతుకులు మారడం లేదు అంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు, వేళకు బస్సులు రాక పాఠాలు కోల్పోతున్న విద్యార్థులు, తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం వచ్చిన మార్పు కనిపించని దృశ్యం జోగులంబ గద్వాల్ జిల్లా రాజోలీ మండలంలోని మాన్ దొడ్డి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలనందు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పక్కనే ఉన్న పచ్చర్ల గ్రామం నుండి గత 30 ఏళ్ల నుంచి ప్రతి సంవత్సరం పాఠశాలకు చదువుకోవడానికి దాదాపుగా 50 నుంచి 70 మంది వరకు విద్యార్థులు చదువుకోవడానికి వెళుతుంటారు. కానీ ప్రస్తుత, గత ప్రభుత్వాలు బంగారు తెలంగాణ ను సాధించుకుందామని ప్రభుత్వాలు చేయని ప్రయత్నం అంటూ లేదు, అలాంటి ప్రయత్నంలో విద్యార్థులకు ఎన్నో కష్టాలు. పట్టించుకోని ప్రభుత్వాలు, ప్రజానాయకులు, అధికారులు, ఉన్నత అధికారులు. ఉదయం 10 గంటల లోపు పాఠశాలకు వెళ్లాల్సిన విద్యార్థులు 11:40 గంటల నిమిషాలు అయినా కూడా పాఠశాలకు వెళ్లలేని దౌర్భాగ్య పరిస్థితి ఈ బంగారు తెలంగాణలో వారికి కలిగింది. జాబిల్లి దక్షిణ ధ్రువం పై భారత పతాకం రెపరెపలాడింది. ఆ గొప్పతనం, ఆ కీర్తి, ఆ పట్టుదల అనేది విద్యార్థుల విద్యా దశ నుంచే మొదలవుతుంది. మన దేశానికి గొప్ప కీర్తిని సాధించిన వారు, ఒకప్పుడు వారు కూడా విద్యార్థులే.. మరి విద్యార్థుల పట్ల విద్యా పట్ల నిర్లక్ష్యం తగదు, గద్వాల బస్ డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లిన సమయానికి రాని బస్సు అని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన సమయంలో మేము సరిగా పాఠాలు నేర్చుకోలేకపోతున్నామని విద్యార్థులు తమ గోడును వెళ్ళబోసుకుంటున్నారు. ఉదయం 9:30 నిమిషాలకు పాఠశాల చేరుకోవాలి కానీ 12 గంటలు అయితే కూడా పాఠశాల చేర్చుకోలేని పరిస్థితులు ఇక్కడ ఉన్నాయని, వేలకు రాణి బస్సుతో మేము పాఠాలు మిస్ అవుతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు కష్టాలు తప్పవని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. మా పిల్లలు పరీక్షలు రాసే సమయం దగ్గర పడుతున్నది. కాబట్టి జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా నాయకులు, అలంపూర్ శాసనసభ్యులు తమ దృష్టికి తీసుకొని సమయానికి బస్సు పంపి మా పిల్లల బంగారు భవిష్యత్తుకు భవిష్యత్తులో బంగారు బాటలు వేసుకునే విధంగా సాయపడాలని అధికారులను ప్రజలు వేడుకుంటున్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మానవపాడు, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, టౌన్, కోస్గి టౌన్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757